# మనం ఇతరులను ప్రేమిస్తాం గనుక వారికి పరిచర్య చేస్తాం

## గొర్రెలకు మరియు “మేకలకు” మధ్యగల భేదం గ్రహించండి

**ప్రార్థన :** “పరలోకమందున్న మా తండ్రీ, ఇతరులకు ప్రేమతో పరిచర్య చేయడానికి ఈ అధ్యయనం పిల్లలకు తోడ్పడేలా దయచేసి సహాయం చేయండి.

క్రింద ఇవ్వబడిన పిల్లల అభ్యాస కార్యక్రమాలనుండి దేనినైనా ఎన్నుకోండి.

ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ **మత్తయి 25:31–46** నుండి గొర్రెల మరియు మేకల కథను చెప్పాలి లేదా చదివి వినిపించాలి. తనకు చెందిన వారెవరో, చెందని వారెవరో దేవుడెలా నిర్ధారిస్తాడో ఈ కథ వివరిస్తుంది. కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలడగండి.

- మానవులందరికీ ఎవరు తీర్పుతీరుస్తారు? ఎవరు వారిని గొర్రెలు, మరియు మేకలు అనే రెండు గుంపులుగా విభజిస్తారు? (31–32 వచనాలు)
- దేవునిపట్ల తమకున్న ప్రేమను వ్యక్తపరచడానికి “గొర్రెలు” ఏం చేస్తాయి. (35వ వచనం)
- అవసరతలో నిస్సహాయంగా ఉన్న వారితో “మేకలు” ఎలా ప్రవర్తిస్తాయి? (42వ వచనం)
- అవసరతలో ఉన్న వారికి, నిస్సహాయులకు సహాయం చేయడం ద్వారా నిజానికి మనం ఎవరికి సేవచేస్తాం?” (40వ వచనం)
- ఇతరులను ప్రేమించని వారికి తీర్పుదినాన ఏం జరుగుతుంది? (46వ వచనం)

**మత్తయి 25:31–46** నుండి గొర్రె, మేకల కథను **నాటికగా ప్రదర్శించండి.**

**పెద్ద పిల్లలు** లేదా పెద్దవారు **యేసు** మరియు **కథకుని** పాత్రలు ధరించాలి. కథకుడు కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏ సంభాషణ చెప్పాలో ఏం అభినయించాలో జ్ఞాపకం చేయాలి.

**చిన్న పిల్లలు,** గొర్రెలు, మేకలు మరియు ప్రజల పాత్రలు ధరించాలి.

### నాటిక మొదటి భాగం మత్తయి 25:31–40

**కథకుడు :** కథలోని మొదటి భాగం 31–40 వచనాల ఆధారంగా చెప్పాలి. తర్వాత “ప్రజలేమంటున్నారో వినండి” అనాలి.

**ప్రజలు :** “దయచేసి నాకు సహాయం చేయి” “నాకు ఆకలిగా ఉంది” నాకు వేసుకోవడానికి బట్టలులేవు “నాకు దాహంగా ఉంది” “నాకు పడుకోవడానికి కాసింత చోటుకావాలి” “నా ఆరోగ్యం పాడయ్యింది” ఇలా ఒక్కొక్కరు ఒక మాట చెప్పాలి.

**కథకుడు :** గొర్రె లేమంటున్నాయో వినండి.

**గొర్రెలు :** రండి మీకు సహాయం చేస్తాం! ఎందుకంటే మేం యేసును ప్రేమిస్తున్నాం.

**యేసు :** నేనిప్పుడు గొర్రెలను మేకల నుండి వేరు చేస్తాను గొర్రెలూ ఇలా రండి. మీరు ఆశీర్వదించబడినవారు ఎందుకంటే మీరు నాకు ఆహారమిచ్చారు. వేసుకోవడానికి బట్టలిచ్చారు. నాకు కావల్సిన సహాయం చేశారు.

**గొర్రెలు :** మేమా? మేమెప్పుడు నీకు సహాయం చేశాం? అసలు నీవు అవసరతలో ఉన్నట్టుగా మేమెప్పుడూ చూడలేదే?

**యేసు :** ఈ పేద ప్రజలలో ఏ ఒక్కరికి మీరు సహాయం చేసినా అది నాకు చేసినట్టే.

### నాటిక రెండవ భాగం, మత్తయి 25:41–46

**కథకుడు :** 41–46 వచనాల ఆధారంగా కథలో రెండవ భాగం చెప్పాలి. తర్వాత “ప్రజలేమంటున్నారో వినండి” అనాలి.

**ప్రజలు :** "దయచేసి నాకు సహాయం చేయండి" "నాకు ఆకలిగా ఉంది" "నాకు బట్టలు కావాలి" "నాకు దాహంగా ఉంది" నాకు పడుకొనేందుకు కొంత చోటు కావాలి" "నేను అనారోగ్యంగా ఉన్నాను" ఇలా ఒక్కొక్కరు ఒక మాట చెప్పాలి.

**మేకలు :** వెళ్ళిపోండి, మీకే సహాయం చేయలేము.

**యేసు :** మేకలారా, నా దగ్గరి నుండి వెళ్ళిపోండి. నాకు అవసరమున్నప్పుడు మీరు నాకు సహాయం చేయలేదు.

**మేకలు :** మేమా!? మేము నిన్నెప్పుడు చూశాం.

**యేసు :** అవసరతలో ఉన్నవారిని నిస్సహాయులను చూచి కూడా మీరెప్పుడైతే సహాయం చేయలేదో, అప్పుడు నాకు కూడా చేయనట్లే.

**కథకుడు :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేయండి.

ఆరాధనను నడిపించే నాయకున్ని సంప్రదించి, పిల్లల కొరకు క్రింది ఏర్పాట్లు చేయండి.

- ఆరాధన సమయంలో పెద్దల ముందు నాటిక ప్రదర్శించడానికి.
- ఈ పాఠం ప్రారంభంలో ఇవ్వబడిన ప్రశ్నలను వారు పెద్ద వారిని అడగడానికి.
- పిల్లలు వ్రాసిన పద్యాలు, కవితలు లేదా వారు సిద్ధపర్చిన మరే అంశాలనైనా ప్రదర్శించడానికి అవసరతలో ఉన్న ప్రజలకు సహాయపడడం ద్వారా మనం దేవున్ని ఎలా సేవించగలమో పిల్లలనగడండి. వారు ఉదాహరణలు చెప్పాలి.



ఒక గిన్నెలో ఆహారమున్నట్టుగా పటం గీయండి. దాన్ని చూస్తూ పిల్లలు కూడా గీసేలా చూడండి. ఒకరికొకరు ప్రేమతో సేవచేసుకోవడం ద్వారా దేవున్ని ఎలా సేవించగలమో అది వివరిస్తుందని వారు చెప్పారు.

**కంఠత వాక్యం :** 1 యోహాను 4:19-20

**కవిత :** 1 కొరింథి 13:1, 4,-5 మరియు 6-8 వచనాలను ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి.

మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను,
ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును,
ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును, ప్రేమ మత్సర పడదు.
ప్రేమడంబముగా ప్రవర్తింపదు. అది ఉప్పొంగదు అమర్యాదగా నడువదు.
స్వప్రయోజనమును విచారించుకొనదు. త్వరగా కోపపడదు. అపకారమును మనసులో ఉంచుకొనదు.
దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును అన్నిటికి తాళుకొనుచు,
అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును.

**పెద్ద పిల్లలు** వారి అనుభవంలో, అవసరతలో ఉన్న వారికి ప్రేమతో సహాయపడిన వారిని చూసినట్లయితే అది వివరిస్తూ ఒక కవిత, లేదా పాట లేదా చిన్నకథ వ్రాయాలి. వారీపని ఇంటి దగ్గర చేయవచ్చు లేదా వారంలో సమావేశమైనప్పుడైనా వ్రాయవచ్చు.

**ప్రార్థన :** "ప్రభువా! నిజమైన ప్రేమ అంటే ఏమిటో మాకు చూపించినందుకు వందనాలు. నీవు మమ్మును ప్రేమించినట్టుగా మేము కూడా ఒకరినొకరం ప్రేమించుకోవడానికి సహాయం చేయి. సహాయం అవసరమైన వారిని ఆదుకోవడం ద్వారా నీ పట్ల మాకున్న ప్రేమను మేం వ్యక్తపర్చాలనుకుంటున్నాం. ఇతరులకు సేవ చేయడం ద్వారా నీ పట్ల మాకున్న ప్రేమను మేం వ్యక్తపరుస్తున్నామని జ్ఞాపకముంచుకోవడానికి సహాయం చేయండి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net